


అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ చేత

# ఎంపికలు

**తేలికైన తప్పుకు బదులుగా కఠినమైన సరియైనదానిని మనము ఎప్పటికీ ఎన్నుకొందామా.**

సహోదర, సహోదరిలారా, ఈరోజు నా అధికారిక సందేశమును ప్రారంభించకముందు, నాలుగు క్రొత్త దేవాలయములను ప్రకటించాలని నేను కోరుచున్నాను, రాబోయే నెలలు మరియు సంవత్సరాలలో అవి క్రింది ప్రదేశాలలో కట్టబడతాయి: క్విటో, ఈక్వేడార్, హెరారె, జింబాబ్వే, బెలిమ్, బ్రెజిల్; మరియు లిమా, పెరూలో రెండవ దేవాలయము.

1963లో నేను పన్నెండు మంది అపొస్తులుల కోరము యొక్క సభ్యుడిగా ఉన్నప్పుడు, మొత్తము సంఘములో 12 పని చేయుచున్న దేవాలయములున్నాయి. రెండు వారముల క్రితం ప్రోవో సిటీ సెంటర్ దేవాలయ సమర్పణతో, ఇప్పుడు ప్రపంచమంతటా 150 దేవాలయములు పని చేస్తున్నాయి. ఈ పరిశుద్ధ గృహాలలో మనము పొందే దీవెనలకు మనము ఎంత కృతజ్ఞత కలిగియున్నాము.

ఇప్పుడు, సహోదర, సహోదరిలారా, ఈ ఉదయము మీతో కొన్ని ఆలోచనలు పంచుకొనే అవకాశము కొరకు నా కృతజ్ఞతను వ్యక్తపరచుటకు నేను కోరుచున్నాను.

ఇటీవల నేను ఎంపికలను గూర్చి ఆలోచిస్తున్నాను. చరిత్ర యొక్క ద్వారము చిన్న కీలుపై మారుతుందని చెప్పబడింది, మరియు జనులు జీవితాలు ఆవిధంగా ఉన్నవి. మనము చేయు ఎంపికలు మన గమ్యమును తీర్మానిస్తాయి.

మనము మర్త్యత్వమునకు ముందు ఉనికిని విడిచి మర్త్యత్వము ప్రవేశించినప్పుడు, మనము మనతో స్వతంత్రత వరమును తెచ్చాము. సిలెస్టియల్ మహిమ పొందుట మన లక్ష్యము, మరియు మనము చేయు ఎంపికలు, మన లక్ష్యమును మనము చేరుకుంటామా లేదా అని అధికభాగంలో తీర్మానిస్తాయి.

లూయిస్ కారోల్ యొక్క పూర్వ కావ్య నవల అద్భుతమైన దేశములో ఆలీస్ యొక్క సాహసములలో ఆలీస్‌తో మీలో అనేకులు పరిచయము కలిగియున్నారు. ఆమె ఎదురుగా రెండు రోడ్ల కూడలి వద్దకు వస్తుందని మీకు గుర్తుంది, ఒక్కొక్కటి ముందుకు వెళ్ళేవి కాని వ్యతిరేక దిశలలో ఉన్నాయి. ఎటువైపు తిరగాలో ఆమె ధ్యానించినప్పుడు, ఆమె చెషైర్ పిల్లితో ఎదుర్కొనబడుతుంది, "నేను ఏ మార్గము అనుసరించాలి?" అని దానిని ఆలీస్ అడుగును.

పిల్లి జవాబిచ్చును, "అది నీవు ఎక్కడకు వెళ్ళాలనే దానిపై ఆధారపడింది. నీవు ఎక్కడికి వెళ్ళాలో నీకు తెలియనప్పుడు, నీవు తీసుకొనే మార్గము అంత ముఖ్యమైనది కాదు."[1]

ఆలీస్ లాగా కాకుండా, మనము ఎక్కడికి వెళ్ళాలో మనకు తెలుసు, మరియు మనము ఎక్కడికి వెళ్ళాలో ముఖ్యమైనది, ఏలయనగా ఈ జీవితంలో మనము వెంబడించు మార్గము తరువాత జీవితంలో మన గమ్యమునకు నడిపిస్తుంది.

అపవాది యొక్క ప్రణాళికలకు వ్యతిరేకంగా మన మిక్కిలి ప్రభావవంతమైన రక్షణగా ఉండు గొప్ప మరియు శక్తివంతమైన విశ్వాసమును మనలోపల కట్టుటకు మనము ఎన్నుకొందామా—నిజమైన విశ్వాసము, మనల్ని బలపరచును మరియు సరియైనది ఎన్నుకొనుటకు ఆసరా ఇచ్చును. అటువంటి విశ్వాసము లేకుండా, మనము ఎక్కడికి వెళ్ళలేము. దానితో, మనము మన లక్ష్యములను నెరవేర్చగలము.

మనము తెలివిగా ఎంపిక చేయటం అత్యవసరం అయినప్పటికిని, మనము

మూర్ఖపు ఎంపికలను చేసిన సమయములున్నాయి. మన రక్షకుని చేత అందచేయబడిన పశ్చాత్తాపు వరము, మన గమనపు పరిస్థితిని సరిదిద్దుటకు మనకు సాధ్యపరచును, ఆవిధంగా మనము కోరు సిలెస్టియల్ మహిమకు మనల్ని నడిపించు మార్గమునకు తిరుగుతాము.

ఏకాభిప్రాయమును ప్రతిఘటించుటకు ధైర్యమును మనము కాపాడెదం గాక. తేలికైన తప్పుకు బదులుగా, కష్టమైన సరియైన దానిని మనము ఎప్పటికీ ఎంపిక చేసెదంగాక.

ప్రతీరోజు మన జీవితాలలో మనము చేయు నిర్ణయాలను మనము ధ్యానించినప్పుడు—ఈ ఎంపిక లేక ఆ ఎంపిక చేయుటకు అయినప్పటికిని—మనము క్రీస్తును ఎన్నుకొనిన యెడల, మనము సరియైన ఎంపికను చేస్తాము.

ఇది ఎప్పటికీ ఈవిధంగా ఉండాలని నా హృదయపూర్వకమైన మరియు వినయముగల ప్రార్ధన, మన ప్రభువును మరియు రక్షకుని నామములో, ఆమేన్.

**వివరణ**


1. Adapted from Lewis Carroll, Alice's Adventures in Wonderland (1898), 89.

# ఈ సందేశమునుండి బోధన

2016 మే నుండి 2016 అక్టోబరు వరకు, నాలగవ ఆదివారపు మెల్కీసెదకు యాజకత్వము మరియు ఉపశమన సమాజ పాఠములు 2016 ఏప్రిల్ సర్వసభ్య సమావేశములోని ఒకటి లేక ఎక్కువ ప్రసంగములను,డి సిద్ధపరచబడును. 2016 అక్టోబరులో, ప్రసంగములు ఏప్రిల్ లేక అక్టోబరు సర్వసభ్య సమావేశమునుండి ఎంపిక చేయబడవచ్చు. స్టేకు మరియు జిల్లా అధ్యక్షులు తమ ప్రాంతాలలో ఏ ప్రసంగాలు ఉపయోగించాలో ఎంపిక చేస్తారు, లేక వారు ఈ బాధ్యతను బిషప్పులు మరియు బ్రాంచి అధ్యక్షులకు అప్పగించవచ్చు.

ప్రసంగములు వద్ద . . . అనేక భాషలలో లభ్యమగును.

© 2016 by Intellectual Reserve, Inc. చే అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము 6/15. అనువాద ఆమోదము6/15.
Translation of *First Presidency Message, May 2016* యొక్క అనువాదము. Telugu. 12865 421



**అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారుడు

# ఆయన మిమ్మల్ని తన భుజములపై ఉంచి, మిమ్మల్ని ఇంటికి మోసుకొనిపోవును

మంచి కాపరి తన తప్పిపోయిన గొఱ్ఱెలను వెదకినట్లుగా, లోక రక్షకునికి మీ హృదయమును పైకెత్తిన యెడల, ఆయన మిమ్మల్ని కనుగొంటారు.

మరచిపోలేని నా చిన్ననాటి జ్ఞాపకాలలో ఒకటి, నన్ను నిద్రనుండి లేపిన సుదూర–గాలి దాడి సైరన్‌లు వినిపించటంతో ప్రారంభమవుతుంది. వెంటనే మరొక శబ్దము, చోదకముల యొక్క గలగల మరియు కలకలమను ధ్వని, గాలిని వణకించునంత వరకు క్రమముగా ఎక్కువయ్యేది. మా అమ్మచేత బాగా శిక్షణ ఇవ్వబడి, పిల్లలమైన మేము ఒక్కొక్కరం మా సంచిని తీసుకొని బాంబుల ఆశ్రయము వద్దకు కొండపైకి పరుగెత్తాము. చిక్కని చీకటిగుండా మేము త్వరపడినప్పుడు, బాంబర్ల కొరకు లక్ష్యములను గుర్తించుటకు ఆకాశము నుండి పచ్చని మరియు తెల్లని మంటలు పడేవి. విచిత్రంగా, ప్రతీఒక్కరు వీటిని క్రిస్టమస్ చెట్ల జ్వాలలు పిలిచేవారు.

నాకు నాలుగు సంవత్సరాల వయస్సు, మరియు నేను యుద్ధము గల ప్రపంచమునకు ఒక సాక్షిని.

## డ్రెస్‌డెన్

నా కుటుంబము నివసించిన చోటనుండి కాస్త దగ్గరలో డ్రెస్‌డెన్ ఉన్నది. అక్కడ నివసించిన వారు నేను చూసిన దానిని బహుశా వేలసార్లు చూసియుండవచ్చు. వేలటన్నుల ప్రేలుడు పదార్థాల చేత కలుగ చేయబడిన, భారీ అగ్ని తుఫానులు, పట్టణము యొక్క 90 శాతము కంటె ఎక్కువ నాశనము చేస్తూ, డ్రెస్‌డెన్ తుడిచిపెట్టబడింది.

చాలా తక్కువ సమయములో, "నగల పెట్టె" అని పిలవబడిన పట్టణము, ఇక లేదు. జర్మన్ రచయిత, ఎరిచ్ కాస్ట్‌నర్, నాశనము గురించి వ్రాసాడు, "వేల సంవత్సరాలలో ఆమె అందము కట్టబడింది, ఒక్కరాత్రిలో అది పూర్తిగా నాశనము చేయబడింది,"[1] నా బాల్యమందు మా స్వంత జనులు ప్రారంభించిన యుద్ధము యొక్క నాశనము ఎలా జయించబడుతుందో నేను ఊహించలేకపోయాను. మా చుట్టూ ఉన్న ప్రపంచము పూర్తిగా నిరాశగా, ఏ భవిష్యత్తు లేనట్లుగా కనబడింది.

గత సంవత్సరము డ్రెస్‌డెన్‌కు తిరిగి వెళ్ళు అవకాశం నాకు కలిగింది. యుద్ధము జరిగిన డెబ్భై సంవత్సరాల తరువాత, అది మరొకసారి, "నగల పెట్టె" పట్టణము. శిథిలాలు శుభ్రపరచబడ్డాయి, మరియు పట్టణము పునస్థాపించబడింది మరియు ఇంకా మెరుగుపరచబడింది.

నా సందర్శనములో అందమైన లూథరన్ చర్చి, మా మహిళ యొక్క చర్చి, ఫ్రాన్‌కిర్‌కిని నేను చూసాను. 1700 లో మొదట కట్టబడి, అది డ్రెస్‌డెన్ యొక్క మెరిసే నగలలో ఒకటిగా అయ్యింది, కాని యుద్ధము దానిని శిథిలాల కుప్పగా చేసింది. ఫ్రాన్‌కిర్‌కి తిరిగి కట్టబడాలని తీర్మానించేవరకు, అనేక సంవత్సరాలు, అది ఆవిధంగానే ఉన్నది.

నాశనము చేయబడిన సంఘము నుండి రాళ్ళు దాచబడ్డాయి మరియు జాబితా చేయబడ్డాయి, సాధ్యమైన యెడల పునర్నిర్మాణములో ఉపయోగించబడ్డాయి. నేడు ఈ అగ్నిచేత నల్లగా మారిన రాళ్ళు బయటి గోడలను పొక్కి గుర్తించుటను మీరు చూడవచ్చు. ఈ "మచ్చలు" ఈ భవనము యొక్క యుద్ధ చరిత్ర యొక్క జ్ఞాపకార్థము మాత్రమే కాదు కాని

నిరీక్షణకు జ్ఞాపకార్థము—బూడిదలనుండి క్రొత్త జీవితమును సృష్టించుటకు మానవుని సామర్థ్యము యొక్క అద్భుతమైన చిహ్నము కూడా.

డ్రెస్‌డెన్ చరిత్రను నేను ధ్యానించి వారి ప్రతిభను బట్టి ఆశ్చర్యపడి, మరియు చాలా పూర్తిగా నాశనమైన దానిని పునస్థాపించిన వారి యొక్క తీర్మానము గురించి ఆలోచించినప్పుడు, నేను పరిశుద్ధాత్మ యొక్క మధురమైన ప్రభావమును అనుభూతిచెందాను. నిశ్చయముగా, నరుడు పగిలిన పట్టణము యొక్క శిధిలాలు, రాళ్ళు రప్పలు, మరియు అవశేషములను తీసికొని, పరలోకముల వైపు లేచు అద్భుతమైన-ప్రేరేపించు నిర్మాణమును పునర్‌నిర్మించిన యెడల, మన సర్వశక్తిమంతుడైన తండ్రి పడిపోయి, ప్రయాసపడి, లేక తప్పిపోయిన ఆయన పిల్లలను తిరిగి కట్టుటకు ఎంత ఎక్కువ సమర్థుడు?

మన జీవితాలు ఎంత పూర్తిగా నాశనమైనట్లు కనబడినా ముఖ్యము కాదు. మన పాపములు ఎంత ఎర్రనివైన ముఖ్యముకాదు, మన పగ ఎంత లోతైనది, మన హృదయాలు ఎంత ఒంటరివి, విడిచిపెట్టబడినవి, లేక పగిలినా ముఖ్యము కాదు. నిరీక్షణ లేని వారు, నిరాశలో జీవించువారు, నమ్మకమును పోగొట్టుకొన్నవారు, వారి న్యాయబుద్ధిని అప్పగించిన వారు, లేక దేవునినుండి తొలగిపోయిన వారు కూడ తిరిగి కట్టబడగలరు. నాశన పుత్రులు తప్ప, చాలా చిన్నాభిన్నమైన జీవితము పునఃస్థాపించబడనిది ఏదీ లేదు.

సువార్త యొక్క సంతోషకరమైన వార్తలు: మన ప్రేమగల పరలోక తండ్రిచేత దయచేయబడిన సంతోషము యొక్క నిత్య ప్రణాళిక వలన మరియు యేసు క్రీస్తు యొక్క అంతములేని త్యాగము వలన, మన పతనమైన స్థితినుండి మనము విమోచింపబడి మరియు పరిశుద్ధతకు పునఃస్థాపించబడుట మాత్రమే కాదు, మనము మర్త్య ఊహను అధిగమించి కూడ నిత్య జీవము యొక్క వారసులము కాగలము మరియు దేవుని యొక్క వర్ణనాతీతమైన మహిమలో పాల్గొనువారిగా ఉండగలము.

**తప్పిపోయిన గొఱ్ఱె యొక్క ఉపమానము**

రక్షకుని యొక్క పరిచర్యయందు, ఆయన కాలము యొక్క మతపరమైన నాయకులు "పాపులు" అని వారు ముద్రవేసిన జనులతో యేసు సమయాన్ని గడుపుటను తిరస్కరించారు.

బహుశా వారికి ఆయన పాపకరమైన ప్రవర్తనను సహిస్తున్నట్లుగా లేక రాజీపడుతున్నట్లు అది కనబడింది. బహుశా పాపులు పశ్చాత్తాపడుటకు సహాయపడుటకు శ్రేష్టమైన విధానము వారిని దూషించుట, ఎగతాళి చేయుట, మరియు వారిని సిగ్గుపరచుట అని వారు నమ్మియుండవచ్చు.

పరిసయ్యులు మరియు సద్దూకయ్యులు ఆలోచిస్తున్న దానిని రక్షకుడు గ్రహించినప్పుడు, ఆయన ఒక కథను చెప్పాడు:

"మీలో ఏ మనుష్యునికైనను నూరు గొఱ్ఱెలు కలిగియుండగా వాటిలో ఒకటి తప్పిపోయిన యెడల అతడు తొంబది తొమ్మిదింటిని అడవిలో విడిచిపెట్టి, తప్పిపోయినది దొరకువరకు దానిని వెదక వెళ్ళడా?

"అది దొరకినప్పుడు సంతోషముతో దానిని తన భుజములమీద వేసికొనును."[2]

శతాబ్దాలుగా, ఈ ఉపమానము తప్పిపోయిన గొఱ్ఱెను తిరిగి తెచ్చుటకు మరియు తప్పిపోయిన వారిని సమీపించుటకు తప్పిపోయిన మనకు రంగంలోకి పిలుపుగా అనువదించబడింది. ఇది నిశ్చయముగా తగినది కాగా, దానికి ఇంకా అధికమున్నదా నేను ఆశ్చర్యపడుచున్నాను.

మంచి కాపరి యొక్క కార్యమును బోధించుట యేసు యొక్క మొదటి ఉద్దేశము మరియు అన్నిటికన్నా గొప్పది అనుట సాధ్యమేనా?

ఆయన తప్పిపోయిన పిల్లల కొరకు దేవుని యొక్క ప్రేమను గూర్చి ఆయన సాక్ష్యమిస్తున్నాడనుట సాధ్యమా?

తప్పిపోయిన వారిని దేవుడు పూర్తిగా ఎరిగియున్నాడని—ఆయన వారిని కనుగొంటాడని, వారిని సమీపిస్తాడని, మరియు వారిని విడిపిస్తాడన్నది రక్షకుని యొక్క సందేశమనుట సాధ్యమేనా?

ఆవిధంగా ఉంటే, ఈ దైవిక సహాయము కొరకు అర్హత పొందుటకు గొఱ్ఱె తప్పక చేయాల్సిందేమిటి?

దాని అక్షాంశాల విశాలతను లెక్కించుటకు జటిలమైన సెక్స్‌టాంట్ (దూరాన్ని కొలిచే సాధనము) ఎలా ఉపయోగించాలో తెలుసుకొనుట గొఱ్ఱెకు అవసరమా; దాని స్థానమును నిర్వచించుటకు జిపిఎస్‌ను ఉపయోగించగలుగుట దానికి అవసరమా: సహాయము కొరకు పిలుచు యాప్‌ను సృష్టించుటకు నైపుణ్యం కలిగియుండుట అవసరమా? మంచి కాపరి విడిపించుటకు వచ్చే ముందు ఉత్తరవాది గొఱ్ఱెకు అవసరమా?

లేదు. నిశ్చయముగా లేదు! అది మంచి కాపరి చేత ప్రేమించబడింది కనుక గొఱ్ఱె దైవిక విడుదలకు యోగ్యత కలిగియున్నది.

నాకైతే, తప్పిపోయిన గొఱ్ఱె యొక్క ఉపమానము లేఖనములన్నిటిలో మిక్కిలి నిరీక్షణ గల భాగములలో ఒకటి.

మన ప్రేమగల రక్షకుడు, మంచి కాపరి, మిమ్మల్ని ఎరుగును మరియు ప్రేమించును.

మీరు తప్పిపోయినప్పుడు ఆయన ఎరుగును, మరియు మీరెక్కడ ఉన్నా ఆయన ఎరుగును. ఆయన మీ వేదన ఎరిగియున్నాడు. మీ మౌన మనవులు. మీ భయములు. మీ కన్నీళ్ళు.

మీ స్వంత బలహీన ఎంపికలు లేక మీ అదుపులో లేని పరిస్థితుల వలన అయినప్పటికిని — మీరేలా తప్పిపోయారన్నది ముఖ్యముకాదు.

ముఖ్యమైనదేమిటంటే మీరు ఆయన బిడ్డ. మరియు ఆయన మిమ్మల్ని ప్రేమిస్తున్నాడు. ఆయన తన బిడ్డలను ప్రేమిస్తున్నాడు.

ఆయన మిమ్మల్ని ప్రేమిస్తున్నాడు కనుక, ఆయన మిమ్మల్ని కనుగొంటాడు. ఆయన సంతోషిస్తూ మిమ్మల్ని తన భుజములపై ఉంచుతాడు. మరియు ఆయన మిమ్మల్ని ఇంటికి తెచ్చినప్పుడు, ఆయన అందరికి చెప్పును, "మీరు నాతోకూడ సంతోషించుడి; తప్పిపోయిన నా గొఱ్ఱె దొరకినది."[3]

## మనము ఏమి చేయాలి?

కాని, ఏది ముఖ్యమని, మీరనుకొనవచ్చు? నిశ్చయముగా విడిపించబడుటకు కేవలము ఎదురుచూచుట కంటె నేను ఎక్కువ చేయాలి.

ఆయన పిల్లలందరూ ఆయన వద్దకు తిరిగి వెళ్ళాలని మన ప్రేమగల తండ్రి కోరుచుండగా, ఆయన పరలోకమునకు ఏ ఒక్కరిని బలవంతం చేయరు.[4] మన ఇష్టమునకు వ్యతిరేకంగా దేవుడు మనల్ని విడిపించరు.

కనుక మనము ఏమి చేయాలి?

ఆయన ఆహ్వానము సరళమైనది:

"నా వైపు. . . తిరుగుము."[5]

"నా యొద్దకు రమ్ము."[6]

"నాకు దగ్గరగా రమ్ము మరియు నేను మీకు దగ్గరగా వస్తాను."[7]

మనము విడిపించబడాలని కోరుచున్నట్లు ఈవిధంగా మనము ఆయనకు చూపుతాము.

దానికి స్వల్ప విశ్వాసము అవసరము. కాని నిరాశ చెందకుము. ఇప్పుడు మీరు విశ్వాసమును సమకూర్చుకోని యెడల, నిరీక్షణతో ప్రారంభించుము.

దేవుడు అక్కడున్నాడని మీకు తెలుసని మీరు చెప్పలేని యెడల, ఆయన ఉన్నాడని మీరు నిరీక్షించగలరు. మీరు నమ్మాలని కోరవచ్చు.[8] ప్రారంభించటానికి అది సరిపోతుంది.

తరువాత, ఆ నిరీక్షణపై పనిచేస్తూ, మీ పరలోక తండ్రిని సమీపించుము. దేవుడు తన ప్రేమను మీవైపు పొడిగిస్తాడు, విడిపించు ఆయన కార్యము మరియు మార్పు ప్రారంభమగును.

కాలక్రమేణా, మీ జీవితములో ఆయన హస్తమును మీరు గుర్తిస్తారు. మీరు ఆయన ప్రేమను అనుభవిస్తారు. మీరు తీసుకొను ప్రతీ విశ్వాసము యొక్క మెట్టుతో ఆయన వెలుగులో నడుచుటకు మరియు ఆయన మార్గమును అనుసరించుటకు కోరిక ఎదుగును.

ఈ విశ్వాసపు మెట్లను "విధేయత" అని మనము పిలుస్తాము.

ఈ రోజులలో అది అంత ప్రసిద్ధి చెందిన మాట కాదు. కాని విధేయత యేసు క్రీస్తు యొక్క సువార్తలో ప్రేమతో చూడాల్సిన భావన, ఎందుకనగా "క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము ద్వారా, సువార్త యొక్క శాసనములు మరియు విధులకు విధేయత ద్వారా సమస్త మానవాళి రక్షించబడతారు."[9]

మనము విశ్వాసమునందు వృద్ధి చెందినప్పుడు, విశ్వసనీయతయందు కూడ మనము వృద్ధిచెందాలి. డ్రెస్‌డెన్ యొక్క నాశనమును బట్టి విలపించిన జర్మన్ రచయతను నేను వ్యాఖ్యానించాను. అతడు ఈ వాక్యమును కూడ వ్రాసాడు: "Es gibt nichts Gutes, ausser man tut es." సిలెస్టియల్ భాష మాట్లాడని వారి కోసం, ఇది "మీరు దానిని చేస్తే తప్ప, మంచి ఏదీ లేదు."[10]

మీరు మరియు నేను ఆత్మీయ విషయాలను చాలా వాక్చాతుర్యముతో మాట్లాడవచ్చు. మతపరమైన విషయాలను మన ఉత్సుకతగల మేధో అర్ధవివరణతో జనులను మనము ఆకట్టుకోవచ్చును. మనము మతము గురించి ఉత్సుకత చూపవచ్చు మరియు "పైనున్న (మన) భవంతి గురించి కలగనవచ్చు."[11] కాని మన విశ్వాసము మనము జీవించు విధానమును మార్చని యెడల — మన నమ్మకాలు మన అనుదిన నిర్ణయాలను ప్రభావితం చేయని యెడల —మన మతము వ్యర్ధము, మరియు మృతము కాని యెడల మన విశ్వాసము, నిశ్చయముగా సరిగాలేదు మరియు చివరకు చదునుగా మారే అపాయమున్నది.[12]

విధేయత విశ్వాసము యొక్క జీవనాధారము. విధేయత ద్వారా, మన ఆత్మలలోని వెలుగును మనము సమకూర్చుకొనగలము.

కాని కొన్నిసార్లు మనము విధేయతను అపార్ధము చేసుకుంటామని నేను అనుకుంటున్నాను. మనము విధేయతను ఒక ముగింపుకు సాధనంగా చూచుట కంటె, దానికదే ముగింపుగా చూడవచ్చు. లేక స్థిరంగా వేడిచేస్తూ మరియు పరిశుద్ధమైన పరలోక విషయములోనికి పదేపదే కొట్టుట ద్వారా మనము ప్రేమించు వారిని రూపించే ప్రయత్నములో ఆజ్ఞల యొక్క రాగి దిమ్మెకు వ్యతిరేకంగా విధేయత యొక్క ఉపమానరీతియైన సమ్మెటతో మనము కొట్టవచ్చు.

దాని గురించి ఏ సందేహములేదు, కొన్నిసార్లు పశ్చాత్తాపపడుటకు కఠినమైన పిలుపు అవసరము. నిశ్చయముగా, కొందరు ఈ విధంగా మాత్రమే సమీపిస్తారు.

కాని బహుశా దేవుని ఆజ్ఞలకు ఎందుకు విధేయత చూపాలో వివరించగల వేరే ఉపమానమున్నది. విధేయత అనగా, మనము కాని దేనికో మన ఆత్మలను వంచి, మెలిపెట్టి, మరియు కొట్టు అంత పెద్ద ప్రక్రియ కాదు. బదులుగా, అది మనము నిజముగా దేనిచేత చేయబడ్డామో కనుగొను ప్రక్రియ.

మనము సర్వశక్తిమంతుడైన దేవుని చేత సృష్టించబడ్డాము. ఆయన మన

పరలోక తండ్రి. మనము వాస్తవంగా ఆయన ఆత్మ బిడ్డలము. మనము అత్యంత ప్రశస్తమైన మరియు బహుగా శుద్ధి చేయబడిన దివ్యమైన పదార్ధముతో చేయబడ్డాము, కనుక మనము దైవత్వము యొక్క అంశమును మనలో వహిస్తాము.

అయినప్పటికిని, ఇక్కడ భూమిమీద, మన ఆలోచనలు మరియు క్రియలు అవినీతి, అపవిత్రమైన, మరియు మలినమైన దానితో రుణగ్రస్తమవుతాయి. మన జన్మహక్కు మరియు ఉద్దేశమును గుర్తించుటకు మరియు గుర్తుంచుకొనుటకు కష్టమైనదిగా చేస్తూ, శరీర సంబంధమైన లోకము యొక్క చెత్త మరియు మురికి మన ఆత్మలకు మరకలు చేస్తాయి.

కాని ఇదంతా మనము నిజముగా ఎవరిమో దానిని మార్చలేదు. మన స్వభావము యొక్క ప్రధానమైన దైవత్వము నిలిచియుండును. మరియు మన ప్రియమైన రక్షకునికి మన హృదయాలను వంచుటకు మనము ఎన్నుకొని మరియు శిష్యత్వము యొక్క బాటపై పాదము ఉంచిన క్షణము, ఎదో అద్భుతము జరుగును. దేవుని యొక్క ప్రేమ మన హృదయాలను నింపును; సత్యము యొక్క వెలుగు మన మనస్సులను నింపును; మనము పాపము చేయాలనే కోరికను కోల్పోవుటను ఆరంభిస్తాము; మరియు ఇక ఎన్నడూ చీకటిలో నడవాలని మనము కోరము.[13]

మనము విధేయతను శిక్షగా చూడము కాని మన దైవిక గమ్యమునకు స్వేచ్ఛనిచ్చు మార్గముగా చూస్తాము. మరియు క్రమంగా, అవినీతి, చెత్త, మరియు ఈ భూమి యొక్క పరిమితులు పడిపోవుట ప్రారంభమగును. చివరకు, మనలోని పరలోక ప్రాణి యొక్క అమూల్యమైన, నిత్య ఆత్మ బయల్పరచబడుతుంది, మరియు మంచితనము యొక్క ప్రకాశము మన స్వభావమవుతుంది.

## మీరు విడిపించుటకు యోగ్యులు

సహోదర, సహోదరిలారా, మనము నిజముగా ఉన్నట్లుగా దేవుడు మనల్ని చూస్తారని — మరియు విడిపించుటకు యోగ్యులుగా ఆయన మనల్ని చూస్తారని నేను సాక్ష్యమిస్తున్నాను.

మీ జీవితము శిధిలాలలో ఉన్నట్లు మీరు భావించవచ్చు. మీరు పాపము చేసియుండవచ్చు. మీరు భయపడవచ్చు, కోపపడవచ్చు, దుఃఖించవచ్చు, లేక అనుమానముల చేత హింసింపబడవచ్చు. కాని మంచి కాపరి తన తప్పిపోయిన గొఱ్ఱెను వెదకినట్లుగా, లోక రక్షకునికి కేవలము మీ హృదయమును మీరు పైకెత్తిన యెడల, ఆయన మిమ్మల్ని కనుగొంటాడు.

ఆయన మిమ్మల్ని విడిపిస్తారు.

ఆయన మిమ్మల్ని పైకెత్తును మరియు ఆయన భుజములపై మిమ్మల్ని ఉంచుతారు.

ఆయన మిమ్మల్ని ఇంటికి తీసుకొనివెళ్ళును.

మర్త్య హస్తములు రాళ్ళురప్పలను మరియు శిధిలాలను ఆరాధించు అందమైన గృహముగా మార్చగలిగిన యెడల, అప్పుడు మన ప్రేమగల పరలోక తండ్రి మనల్ని తిరిగి కట్టగలడు మరియు కడతాడనే విశ్వాసము మనకు కలిగియుండగలము. మనల్ని కట్టుటకు ఆయన ప్రణాళిక మనము ఉన్న దానికంటె మిక్కిలి గొప్పది — మనము ఎప్పటికీ ఊహించని దానికంటె గొప్పగా కట్టుట. శిష్యత్వము యొక్క బాటపై ప్రతీ విశ్వాసపు అడుగుతో, మనము నిత్య మహిమ మరియు మనము కావాలని రూపకల్పన చేసిన అంతములేని ఆనందముగల ప్రాణులుగా ఎదుగుతాము.

ఇది నా సాక్ష్యము, నా దీవెన మరియు మన బోధకుని యొక్క పరిశుద్ధ నామములో నా వినయముగల ప్రార్ధన, యేసు క్రీస్తు నామములో, ఆమేన్.

### వివరణలు

1. See Erich Kästner, *Als ich ein kleiner Junge war* (1996), 51–52.
2. లూకా 15:4–5.
3. లూకా 15:16.
4. See “Know This, That Every Soul Is Free,” *Hymns*, no. 240.
5. యోవేలు 2:12.
6. మత్తయి 11:28.
7. సిద్ధాంతము మరియు నిబంధనలు 88:63.
8. ఆల్మా 32:27 చూడుము.
9. విశ్వాస ప్రమాణములు 1:3.
10. Erich Kästner, *Es gibt nichts Gutes, ausser: Man tut es* (1950).
11. “Have I Done Any Good?” *Hymns*, no. 223.
12. యాకోబు 2:26 చూడుము.
13. యోహాను 8:12 చూడుము.

© 2016 by Intellectual Reserve, Inc. చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము 6/15. అనువాద ఆమోదము6/15.
Translation of *Visiting Teaching Message, May 2016* యొక్క అనువాదము. Telugu. 12865 421